The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౬

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn.) WEDNESDAY 25 1-33

సంపుటము ౬ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ పుష్య బ॥ ౩౦ బుధవారము ౨౫-౧-౧౯౩౩ ఫ॥ { [illegible]

ప్రపంచపరిణామము

యుద్ధపుటప్పులు—ఆయుధవిసర్జనము
అమెరికాయొక్క నిర్దాక్షిణ్యభావము—
ఇంగ్లండు ప్రభృతుల దుస్థితి ఆయుధ విసర్జన
ప్రయత్నములు విఫలమించుట—జపానుయొక్క
నవీన ఆయుధ ప్రమాణసూచనలు

(డాక్టరు లంక సుందరంగారు)

౨౯-౧౨-౧౯౩౨ నాటి ఆంధ్రపత్రికయందు ప్రకటించినది

గత రెండుమూడు వారములలో అంతఃరాష్ట్రీయ సంబంధ బాంధవ్యములను విషమస్థితి [illegible] సంక్షేమము లేదు. చీనా జపానుసంఘర్షణ సందర్భమున నానాజాతి సమితి యొక్క [illegible] వర్గమువారు తమ అసమర్థతను ప్రపంచమునకు చాటించిరి. ఐర్లండు- ఇంగ్లండు సంవాదములు సర్దుబాటగు సమస్యను లేవదీసినవి. గుండ్రబల్లల సమావేశము విఫలప్రయోజనమై ఇంగ్లండు భారతవర్ష రాజ్యాంగవిషయములను ఎప్పటివలె దీనదశయందే నిలిపివైచినది. జర్మనీదేశమున రాజకీయకలతల మింకను ముగియలేదు. ఈజిప్టులో వాఫ్డు పక్షమునందు కలతలు వొడమి జాతీయ స్వాతంత్ర్యప్రయత్నముల కంతరాయములు కల్పించినవి. దక్షిణఅమెరికాయందు బొలీవియా పెరుగ్వే రాష్ట్రముల సఖ్యము యిప్పటికిని చేకూరలేదు. ఆయుధవిసర్జన సమావేశ వ్యవహారసంఘమువారు నిర్విణ్ణులైరి. అంతఃరాష్ట్రీయ మారకపువిధానము లిప్పటికిని గజగజ వణకుచునేయున్నవి. ప్రపంచ ఆర్థికదుస్స్థితి నానాటికిని హెచ్చుచున్నది. భోజనసామగ్రియొక్క యుత్పత్తికి కొఱతలేదు. కాని వివిధరాష్ట్రములకు సఖ్యము లేనివేళ భుక్తిలోపమును మాత్రము ఎప్పటికప్పుడు ద్విగుణితమగుచున్నది. ఈక్లిష్టపరిస్థితుల నన్నిటి నతిక్రమించిన మహోత్తరమగు సమస్య మరియొకటి ప్రపంచమును ప్రస్తుత మాకర్షించుకొనియున్నది. ఇది యుద్ధపుటప్పుల పరిష్కారవిధానమును పురస్కరించుకొని యున్నది. ఆరుమాసముల క్రిందట లాసానిసభలో ఐరోపారాష్ట్రీయులు కొన్ని యొడంబడికలను నిర్ధారణము చేసికొనిరి. అమెరికా యొక్క నిర్దాక్షిణ్యభావము ఈలాసాని యొడంబడిక పత్రమును రద్దుచేయువచ్చును. ఈ యుద్ధపుటప్పుల సమస్య ఆయుధవిసర్జన ప్రయత్నములతో గ్రొడీకరింపబడిన గాని ప్రపంచ [illegible] సూరిజాలను. ఈవిషయము సాగూర్చి సవిస్తరముగా విచారింతము.

యుద్ధపుటప్పులు—ప్రస్తుతపరిమాణము

అంతఃరాష్ట్రీయ అప్పుల విధానములు రెండువిధములు. వారిస్ సంధి యొడంబడికల ఆనంతరము జరిగిన షరతుల ప్రకారము జర్మనీ నష్టపరిహారముగ పరాజిత రాష్ట్రములవారు ఇంగ్లండు మున్నగు గెలుపొందిన రాష్ట్రములకు నష్టపరిహారార్థము యివ్వవలసినదిగా నిర్ణయింపబడిన ఋణములు కొన్ని కలవు. వీటినే ఫ్రెంచిభాషయందు రిపరేషన్స్ అని వ్యవహరింతురు. ముఖ్యముగ జర్మనీవారు ఇంగ్లాండు ఫ్రాన్సులకు గత పది సంవత్సరములనుండి యీనష్టపరిహారపు ఋణములను చెల్లించుచు యుండిరి. ప్రపంచ ఆర్థికస్థితితో పాటు జర్మనీయొక్క ఆర్థికసామర్థ్యము యిట్టి ఋణములను ఎల్లకాలమును యిచ్చుటకు వీలులేదు అని రూఢిగా తెలిసిన పిమ్మట గెలుపొందిన రాష్ట్రములవారు గత జూనులో జరిగిన లాసానిసభయందు జర్మనీ నాలుగువందల యిరువదికోట్ల రూపాయలు యీఋణముల పూర్తిపరిష్కారముక్రింద సులభమైన వాయిదాలమీద యిచ్చునట్లును, యూరపుయొక్క ముఖ్యముగ ఫ్రాన్సులయొక్క శాక్సను [illegible] వలె పోకుండ ఐరోపాఖండము నందలి సమస్త రాష్ట్రముల ఆర్థిక వాణిజ్య పునస్థిరత్వముకొఱకు వెచ్చించుటకుగాను సిద్ధాంతీకరించి కొంతవఱకు యీ చిక్కుసమస్యను చాకచక్యముతో ఉపసంహరించిరి.

ఇక రెండవవిధము మేమన ముఖ్యముగ ఇంగ్లండు, ఫ్రాన్సు, ఇటలీ, బెల్జియము దేశములు ఐరోపా సంగ్రామమును జయప్రదముగా నిర్వర్తించుటకు వీలుచేయుటకుగాను అమెరికావారు వీరికిగా అప్పుల నొసంగిరి. ఈ అప్పులు సామాన్య న్యాయచట్టములను ప్రమాణముగా నొప్పుకొని తీరవలయును. ఈ అప్పుల పరిమాణమును సూచించుటకుగాను నేను మీకు కొన్ని సంఖ్యల నకిందు [illegible]. ఇంగ్లండు అమెరికావారికి తీర్చవలసిన అప్పుల [illegible] రెండువందల కోట్ల రూపాయలు. గత [illegible] సంవత్సరములలో వీరు మూలముక్రింద చెల్లించినది [illegible] కోట్ల రూపాయలు. కొని వడ్డీక్రింద [illegible] వందలకోట్ల రూపాయలు వీరు చెల్లింపవలసి [illegible] గురువారము వీరు చెల్లింపవలసి వచ్చిన వాయిదా [illegible] యిరువది యారుకోట్ల రూపాయలు. [illegible] ప్రస్తుత మారకపు తారతమ్యముల వలన అమెరికావారికి [illegible] విలువగల ధనమును డాలర్లను కొల్చి చెల్లింపవలసిన [illegible] అను కోట్ల రూపాయలు [illegible] వచ్చినది. అనగా అమెరికా - ఇంగ్లండు [illegible] ఇంగ్లీషువారు తీవ్రమగు నష్టమును ప్రస్తుతము అనుభవించుచుండిరని తెలగలను.

ఇంత పరిమాణము గల అప్పుల సమస్యను త్వరలో పరిష్కరించుట సర్దుబాటుగుట సహజము. లాసాని సభలో ఐరోపా రాష్ట్రములు [illegible] విధముగ [illegible] చేసికొని [illegible] ప్రవర్తించినట్లు కూడ అమెరికావారు జోక్యము కలుగజేసికొన నిరాకరించిరి. కాని ఐరోపా రాష్ట్రములు మాత్రము నష్టపరిహారపు అప్పులకును, యుద్ధపుటప్పులకును సంబంధ బాంధవ్యముల నేర్పఱచి యీరెంటిని పరిష్కారము చేయవలసినదిగా అమెరికాను ప్రార్థించవలసి యుండిరి. అమెరికావారు మాత్రము [illegible] ప్రయత్నమునకు తావీయజాలమని స్పష్టముగా తెలిపిరి. ఇట్టి అమెరికా భావము ఐరోపాఖండపు రాష్ట్ర శాఖా [illegible] కలతచెందెను.

అమెరికావారికిని, ఐరోపాఖండపు రాష్ట్రముల వారికిని యీ విషయమునుగురించి అనేక ఉత్తర ప్రత్యుత్తరములు గత ఆరుమాసముల నుండి జరిగియుండెను. ప్రప్రథమమున, హూవరుగారు గత జూను మాయిదాను రద్దుజేసి అమెరికాయొక్క సానుభూతిని చాటించెను. గత గురువారము వారి యీ విషయములో గూడ యిట్టి సహాయము కావలయునని ఐరోపా రాష్ట్ర దేశీయులు కోరిరి. కాని అమెరికా కాంగ్రెసువారు యీదశలో తమయొక్క ఋణములను చెల్లించి తీరవలయునని తీర్మానించిరి. ఇంగ్లండు, యిటలీ దేశములు తమయొక్క గడువును తప్పిపోనీయకుండ కాపాడుకొనినవి. కాని, ఫ్రాంసు, బెల్జియమ్, పోలండు, జెకోస్లావేకియా రాష్ట్రములు తమ వాయిదాలను కాపాడుటకు వీలులేదని ఖండితముగా నిర్ధారణ జేసినవి. నాలుగు రోజులక్రిందట ఫ్రాంసుయొక్క శాసనసభలో హెరియో మంత్రివర్గమువారు పరాజయమునొంది రాజీనామా యిచ్చియుండిరి. రాబోవు నాలుగు నెలలలో ఋణములను చెల్లించని రాష్ట్రముల విషయములో అమెరికావారు ఏమిచేయ బూనినదియు విశదము కాగలదు. పర్యవసాన మెటులుండినను, ప్రపంచ ఆర్థిక వాణిజ్య మారకపు విధానములు మాత్రము సవ్యముగా వృద్ధిబొందక అవలంబించుటకు వీలు కనుబడదు.

ఆయుధ విసర్జన—యుద్ధపు అప్పులు

అమెరికావారు ఏల యీ నిర్దాక్షిణ్య భావమును సూచించిరో మనము విచారింతము. ఐరోపాఖండము ఆర్థిక దుర్గతి జెందుటచేత అమెరికాకు చాలా నష్టము కలుగగలదు. యుద్ధపు అప్పులను రాబట్టుకొనుటచేత ఐరోపా ఖండము అమెరికా పైన తిరుగ ప్రోత్సాహము నిచ్చుటలో సందేహము లేదు. ఇట్టి కష్టకార్యమును అమెరికా ముఖ్యమైన భావముతో నమ్ముచుండ లేదు.

ముఖ్యముగా అమెరికావారి వాదనలోని సారాంశమేమన ఐరోపా రాజ్యములు క్రమముగా సేనలయొక్క అధిక ఆడంబరమును పెంచి ప్రపంచమును కలవర పెట్టుచున్నది. ఋణములను తీర్చుటకు సరియైన శక్తి చాలదని అమెరికాకు తెలియును. కాని, అమెరికా కోరినదేమన ఐరోపా రాష్ట్రములు తమయొక్క ఆయుధసామగ్రిపైన వెచ్చించుచుండిన ద్రవ్యమును తగ్గించవలెను. అందువలననే ఆ ఋణములమీద నిబద్ధము చేసెను. ద్రవ్యములో కొంతభాగము యితర పునర్నిర్మాణ వినియోగములయందును జొరవచ్చినచో ప్రస్తుత పరిస్థితులు బాగుపడగలవు.

దీనికి తార్కాణముగా, అమెరికావారు యీ క్రింది వాదనను సమర్థించుచున్నారు. యుద్ధకాలమునకు పూర్వము న్న దానికన్న ప్రస్తుతమున ఐరోపా రాష్ట్రములకు రెట్టింపు సామగ్రి కలదు. యిట్టి అనవసరపు ఖర్చులను సహించుటకు వీలులేదు. మరియొక విషయము యుద్ధానంతరము ఆ నాలుగింటికి తీసికొనబడిన జాగరూకత అంత రాష్ట్రీయ సమస్యలను శాంతియుత కార్యక్రమముచేత తీర్పు చెప్పుటకు సిద్ధముగా నున్నది. అందుచేతను, ప్రపంచశాంతికి శుభసూచకములతో వెలకొల్పుటకు వీలుకలదు. కావున సైన్యములను ఆయుధసామగ్రిని సాధ్యమైనంతవరకు తగ్గింపవలసిన ఆవశ్యకత గలదు.

కావున, గత పదినెలలలోను జనీవా పట్టణమునందు ఆయుధ విసర్జన సభయొకటి జరుగుచున్నది. ఈసభ యిప్పటి కిని సఫలత్వమును గాంచుటలేదు. సభ్యులందరు ప్రపంచ ఆర్థికస్థితి బాగుచేయవలెనన్నచో యీ ఆయుధ విసర్జన సభను జయప్రదముగా పూర్తిజేసి వివిధ రాష్ట్రములయొక్క సైనిక ఖర్చులను తగ్గింపవలసిన ఆవశ్యకత కలదు.

మాంద్యము, నిరుద్యోగము, క్షామభావముతోను ఆయుధములమీద కోట్లకొలది రూపాయలను అన్ని రాష్ట్రములవారు వెచ్చించుచు, తాముజేసిన బాకీలను చెల్లింపకపోవుట చాలా అన్యాయము. అవసరకాలమందు ప్రాధేయపడి, ఋణములనుపొంది, ప్రస్తుతములో ఆ ఋణములను యిచ్చుటకు వీలులేదనుట న్యాయవిరుద్ధము. అంతర్జాతీయ న్యాయస్థానము (హేగు పట్టణము) నందు న్యాయము జరుగనియెడల, రాష్ట్ర సంఘర్షణ యుద్ధరూపముగా పరిణమించి, ప్రపంచమును నాశనమొనర్పగలదు.

అమెరికావారు కోరునదేమనగా కొందరపడి సైన్యములను పెంచిన లాభములేమి ప్రపంచ రాష్ట్రములవారు ఆయుధవిసర్జనకు తగుకొలది కట్టుబడినచో, తాము తమకు రావలసిన అప్పులను కొంతవరకు తగ్గించుటకు ఒప్పుకొనగలరు. కాని మరియొకవిధముగా ప్రవర్తించినచో తమకు రావలసిన బాకీలను తగుచేసి వసూలుజేసికొనగలరు. ఇది హూవరుగారి సందేశము. అమెరికనులయొక్క జాతీయాభిప్రాయము.

మనము ప్రశ్నించుకొనవలసినది మరియొకటి కలదు. ఇట్టిసందిగ్ధ సమయములో నివిస్యత్పరిణామమును సూచన యేమి? జపానువారు చైనాదేశముపై ఇంత యుద్ధ ద్రవ్యములతో పోరాటపెట్టుకొని తమయొక్క సౌకర్యముకొరకు సైన్యములను విమానదళమును మరింత హెచ్చుగా వినియోగము జేసికొన్నచో ఇతరులయు నని, జనీవా ఆయుధవిసర్జన సభవారికి హెచ్చరించిరి. ఈ నూతన అనర్థదాయకము ఐరోపాఖండమువందు ఫ్రాంసు—జర్మనీలకు, ఫ్రాంసు—యిటలీలకు యీవిషయములందు వైషమ్యములు చాలాకాలమునుంచి యుండియున్నవి. వీటిని మార్పుదల జేయుటకుగాను జరుపబడుచుండిన ప్రయత్నము లిప్పటికి ఫలింపలేదు. ఇట్టి సమయములో ప్రమదింపబడిన జపాను తీర్మానములు ప్రపంచశాంతికి భంగ మొనరింపగలవు. గత పదునాలుగు నెలలలోను జపానువారు తమ సైనిక బలమును పురస్కరించుకొని చీనాదేశీయులమీద అక్రమముగా దాడివెడలి సంక్షోభము కలుగజేయుచుండిరి. సైన్యములు వృద్ధియగుటతోడనే ఆశలు పెరుగుటకు తావుగలదు. ఆశలు అక్రమ పద్ధతి ప్రసరించినపుడు యుద్ధములు సంప్రాప్తించి ప్రపంచ కళ్యాణమును ధ్వంసము చేయగలవు.

కావున, ఆయుధవిసర్జన జరిగినగాని యుద్ధపుటప్పులను రద్దుబాటు చేయుమని సిద్ధాంతీకరించిన అమెరికా దేశీయులు బుద్ధిమంతులనుటలో సందేహములేదు. ప్రపంచమంతయు యూరోపు హూవరుగారి సందేశమును ఆమోదింపగలదో మనము ముందు తెలుసుకొనగలము.

మియోల కల్లోలము

ఆల్వారు సంస్థాన పరిస్థితులు

జనవరినెల ప్రారంభమైన నెలలో ఆల్వారు సంస్థానమునకు ఒక ఉపద్రవము సంప్రాప్తమాయెను. సంస్థానమందు పది మండలములు గలవు. అందు నాల్గు మండలములలో మియోలు తిరుగబడి గొప్ప ఉపద్రవము గావించిరి. మొట్టమొదట వీరు తమను విధించుచుండెడి భూమిశిస్తులు యెక్కువగా నున్నవని మొఱపెట్టుచువచ్చిరి. ఆల్వారు మహారాజాగారు మియోల కష్టమును విచారించుటకు ఒకచిన్న కమిటీను ఏర్పాటుజేసెను. ఈ ఉపసంఘమువారు విచారణ ముగించితము శిఫారసులను తెల్పుటకుముందే గోవిందగడ్ రామగడ్ మొదలగు నాల్గు మండలములలో మియోల తిరుగుబాటు జరిగెను. మహారాజాగారి యెడల భక్తిగలవారిని తమతో జేరి తిరుగుబాటు చేయుటకు నిర్బంధించుటతో కల్లోలము ప్రారంభమాయెను. రాజభక్తి కలవారు తిరుగుబాటులో చేరుటను నిరాకరించుటయే గాక తిరుగుబాటు జేయుచున్న మియోలకు ద్రవ్యవస్తురూప సహాయమును జేయుటకుగూడ ఒప్పుకొనకపోయిరి.

అందుచే మియోలు బలాత్కారముగా యిండ్లలో జొరబడి ద్రవ్యము నపహరింపసాగిరి. దోపిడ్లు అంతకంతకు యెక్కువై తీవ్రమాయెను. ఇండ్లు కొల్లబడెను. మనుష్యులు చంపబడిరి. అందువలన కల్లోలము జరుగుచున్న నాల్గు మండలములలోనున్న ప్రజలందరు గుంపులుగుంపులుగా ఆప్రదేశములను వదలి ఆల్వారును జేరుకొనిరి. జనవరి ౭వ తేదినాడు అల్లరి జరుగుచున్న ప్రాంతములకు సేనలుపోయి ౨౦ మంది తిరుగబడినవారిని వెంటబెట్టుకొని ౭ మోటారు లారీలలో ఆళ్వారుజేరెను. కల్లోలము తిరుగబాటు ఉపశాంతి నొందుటకుమారు మరింత హెచ్చెను. తఱుమగా తిరుగుబాటుదారులు సేనలకు చిక్కకుండ తప్పించుకొనుచుండిరి. వారుండు ప్రాంతము కొండ ప్రదేశము. అచట ప్రవేశించుటకు సాధ్యముగాని మార్గములలో చేరుకొని మియోలు గొప్ప క్షోభము చేయగల్గుచు సేనలకు చిక్కక తప్పించుకొన గల్గుచుండిరి. వారుసుమారు ౧౦ వేల మంది యుందురని అంచనాలు వేయబడినవి. సేనలను నిరోధించుటకు ఫితూరీదారులు బాటలలో పెద్దపెద్ద వృక్షముల నడ్డముచేసి కంధకములను కూడ త్రవ్విరి.

సామాన్యముగా యీ తిరుగుబాటు నణచుట సాధ్యము కానందున ఆల్వారు మహారాజాగారు ఇండియా ప్రభుత్వమువారి సేనలను సహాయముగా గోరిరి. ఢిల్లీనుండి సేనలువచ్చి అల్లరి ప్రాంతములను వశముచేసికొనెను. సామాన్య సేనలతోబాటు విమానములనుండి యుద్ధము చేయు సేనలుగూడ విమానములలో వచ్చెను. విమానములలో వచ్చినవారు కొండలపైగా తిరుగుచు మియోలు ఎచ్చట దాగియుండునది పరిశీలింపుచుండిరి. కాలిదండు అల్లరి ప్రాంతములలో తిరుగుచు అనేక పర్యాయములు మియోల గుంపులతో ఎదుర్కొని కొల్చవలసి వచ్చెను. సైనికుల కాల్పులవల్ల ౪౦ లేక ౫౦ మంది చచ్చియుందురని చెప్పుకొనుచున్నారు. కాని సైనికులు మువ్వురు మాత్రమే గాయపడినట్లు అధికారులు ప్రకటించినారు.

ఇటువంటి అల్లరి ప్రదేశములలో తపాలావారు ఒకప్పుడు తమ కార్యాలయములను మూయవలసినవచ్చిన కూడ తలమునంతటి స్థితి సంభవించెను. కాని వారు ధైర్యముతో తమ కార్యములను నెరవేర్చ గల్గినారు. బ్రిటిషు సేనలయొక్కయు వాయు విమానముల యొక్కయు సంచారము ప్రబలిన తరువాత అల్లరి ప్రాంతములను మియోలు వదలిపోయిరి. సైనికులవల్ల భయము వారిని ఆవేశించినందున వారు కొండల లోనే దాగి భయభక్తి వచ్చుటకుమునుపు మియోలు కొందరు మహారాజాగారికి క్షమాపణ విన్నపములను పంపుచున్నారు. తాము యుద్ధమునకు ఆజ్ఞనిచ్చి చేసిన తప్పును క్షమించి తమ పన్నులు చిన్నవిగా తీర్పునని విన్నవించుచున్నారు. మొత్తము మీద యిప్పుడు అల్లరిలేమియు లేవనియు దోపిళ్లవల్ల భయపడి ఆల్వారును బోయినవారు ఒకరొకరుగా తమ నివాసములకు మరలి వచ్చుచున్నారనియు వార్తలు తెల్పుచున్నవి. తిరుగబాటు చేసినవారిని పట్టుకొనుటకు యిపుడు సేనలతోడి పోలీసువారు తిరుగుచున్నారు. దోపిడి చేసిన కొంత ద్రవ్యమున్ను, తిరుగబడిన కొందరు మియోలున్ను పట్టుబడిరని వార్తలు తెల్పుచున్నవి. వీరి విచారణ విషయమేమియు తెలియుటలేదు. ఏదియెట్లున్నను ఎక్కువమంది మియోలు క్షమాపణకొరకు సైనికులు గావించిన కాల్పుల విషయము విచారించుటకు బ్రిటిషు అధికారిగల ఒకచిన్న సంఘమును నియమింపవలసినదని యడుగుచుండుట వలన వారి ఉపద్రవము అంతమొందలేదనియు అందువలన సేనలింకను ఒకటి రెండువారములు ఆల్వారు సంస్థానమందలి అల్లరి ప్రాంతములలో నుండవలసి వచ్చుననియు తలచబడుచున్నది.

సర్వస్థాన మందిటులుండ తిరుగబడిన మియోలకు సహాయములను విరివిగా పంపవలసినదని బ్రిటిషు యిండియాలో కొందరు మహమ్మదీయులు సభచేసి నిర్ణయించిరి. మియోలయెడల తమ దాక్షిణ్యమును చూపుటకు ఇండియాలో నంతటను మియోలదినము అనునొక గలభా చేయవలెనని ప్రకటించిరి. దీనిని జూచి హిందూ మహాసభాధ్యక్షుడు కూడనొక ప్రకటన గావించెను. బ్రిటిషు యిండియాలోని హిందువులు ఆల్వారులో మియోలుపెట్టిన బాధలవల్ల చిక్కుపడిన హిందువులకు సహాయము చేయవలసినదనియు అఖిల భారత ఆల్వారు దినమని నొకదినమును పాటింపవలసినదనియు ప్రకటింపబడెను. కాని ఒక మహమ్మదీయ మిత్రుని ప్రార్థనవలన ఈ ప్రకటనను హిందూమహాసభాధ్యక్షుడు రద్దుచేసెను.

ఆల్వారు మహారాజాగారు తమకు ద్రోహము చేసినవారందరిని రాజభక్తి ప్రమాణములను చేయవలసినదనియు అట్లు చేయనివారిని అరాజకులనుగా పరిగణింతుమనియు ప్రకటన గావించినారు. ఇప్పుడు మియోల చాటునుండి తిరుగుబాటుకు మియోలను రేపినవారు తిరుగుబాటును మానవలసినదని రహస్యముగా మియోలకు చెప్పుచున్నారని తెలియుచున్నది. బ్రిటిషు అధికారియగు యివాన్సుగారి సలహామీద ౩౦ మంది అరెస్టయిన మియో ఖైదీలను దర్బారువారు విడుదల చేసినారు.

శిస్తులనుజరుపుల విషయము తెగనున్నది. ఎక్కువను జరాయిచ్చుచో ఆదాయ వ్యయములను సరిపెట్టుట కిబ్బంది గల్గును. అందువల్ల దర్బారువారు సంకోచించుచున్నారు. మహారాజాగారు మాత్రము సొంత ఖర్చును తగ్గించుకొనుటకు సంసిద్ధులయి యున్నారు. కల్లోలముల వలన ౫ లక్షల రూపాయల శిస్తు వసూలు కాలేదు.

వరి తెగుళ్లు

హానికరము లగు కీటకములు వానిని పోగొట్టు విధానములు

(నేరేడివాక్యం సంపంగి రెడ్డిగారు)

వరిపంట నధికముగ పైరుచేయు రైతులు తాముచేయు కృషికి తగిన ఫలితమును పొందుట లేదు. ఇందుల కనేక కారణము లుండవచ్చును కాని ఫలోన్ముఖమునకు వచ్చినప్పుడు చేలన్నియు చీడపురుగులచే నాశనము చేయబడుటయే ముఖ్య కారణముగా కనబడుచున్నది. మనదేశమున ననేకము లగు నిట్టి చీడపురుగులు కలవు. వానిలో ముఖ్యమగువాని నిచట వివరించెదను.

పెంకుపురుగు చీడ

ఈపురుగు కొంచెము నీలవర్ణముగను కొంచెము నలుపుగ నుండును. దీనివీపు పొలుసులతో నిండియుండును. దీనికి వరియాకును మంచి ఆహారము. ఈచీడ సోకినతోడనే చేనంతయు పచ్చబడును. ఈపురుగు సహజముగ నడవులలో నుండు మొక్కలను తిని బ్రతుకునది. అయినను వరిపైరు ప్రారంభము కాగానే నన్యప్రాంతముల నుండియు [illegible]గయాకు భూముల నుండియు నిచ్చట ప్రవేశించును. వరిపైరునందు దీనికి ప్రీతి యెక్కువ. మాగాణి భూములలో నుండు వరిపైరే దీనికి మిక్కిలి యిష్టమైనది. అందుచే నిది చే[illegible] మొదలకపూర్వమే ప్రవేశించుచుండును. ఒక్కొక్క పురుగు నేక గ్రుడ్లు పెట్టును. ఆగ్రుడ్లన్నియు పిల్లలయిన వరిమొక్కల నంటియుండి వానినితిని బ్రతుకుచుండును. పైరు పంటకు రాకపూర్వమే మొక్కసారమును పీల్చి ఆకులలోని రసమును గ్రోలి సస్యము పాలిపోవునట్లు జేయును. మొదట నీపురుగు సాధారణముగా వరియాకు నంటియుండును. ఊడ్పులు (నాటులు) కాగానే ప్రవేశించి మొక్కను పెరుగకుండ చేసి కోటానకోట్లుగా సంతానవృద్ధిని గావించుకొని చేలలోనే కాపురముండి తుదకు సస్యమును సంపూర్ణముగా నాశనము చేయుచుండును.

ఈచీడను తొలగించుటకై యనేక మార్గములు కలవు. అవన్నియు దేశకాలము ననుసరించి ప్రయోగింపవలెను. ఊడ్పు కొంచెమాలస్యముగ మొదలిడినచో నిది రాకుండునని చెప్పుదురు. ఆకె మళ్లలోనిది ప్రవేశించి యుండినయెడల నిత్యమును మళ్లను గమనించి యీపురుగు గ్రుడ్లను పెట్టకుండ చేయవలెను. కొంచెము విడుపుగాను వెడల్పుగాను పెద్దమూతలనుగల సంచులతో వీనిని మొక్కలనుండి యూడ్చివేయవలెను. గ్రుడ్లను పెట్టినపిదప నూరకుండినచో నవన్నియు కొలది కాలములోనే పురుగులై వరియాకులనుండి నల్లని పెంకు పురుగులు బయలు వెడలును. సన్న వరిపైరులు యీచీడవలన నెక్కువగా నాశనము పొందుచుండును. అందుచే సన్న వరి పంటలను మార్చి ముదురువరిని యూడ్చుచుండిన కొంతవర కుపయోగముగా నుండును.

వరి నల్లి

ఇది మాత్సమ్ముగను ఆకుపచ్చగ నుండు చీడపురుగు. నల్లిని పోలియుండుటచేతను, వరిమొలకల నాశించియుండుటచే దీనికిట్టిపేరు వచ్చినది. ఇది అతితేలికగా నుండునది యగుటంజేసి యీపురుగు తన ఆరు కాళ్లతోను రెక్కలతోను చులుకగ నొక మొలకనుండి మరియొక మొలకకు పరుగిడుచుండును.

వరికి వెన్నులుడిగు సమయమున నిది ప్రవేశించి దానిలోనుండు పాలను బోలియుండు పదార్థమును త్రాగుచుండును. వరిమంచి[illegible] నందువలన పాలిపోయి తెల్లబడును. ఈ పురుగుండుచోట నొకవిధమైన మంచి వాసనగూడ యుండుట కలదు. ఇది ప్రవేశించినతోడనే చేను తెల్లబడును. ఈవిధ్యమ్ములనుబట్టి దానిరాకను గుర్తెరుంగ నవచ్చును. వెన్నులు గింజపట్టునపుడే చీడగలుగును. ఈచీడవలన జొన్న, వరిమొక్కలేగాక యితర మొలకలు కూడ నశించుచుండును.

రెక్కలు కలిగినవానిని తోలుట సులభమే. కనుక ప్రథమకోర్పు [illegible] నే చేనునుండి తోలివేయవలెను. ఇది గ్రుడ్లు పెట్టినచో వ్యాగ్రుడ్లను సులభముగా తొలగింపజాలము. మొలకనుండి రాల్చబడినచో క్రింద నీటిలో పడి తేలును [illegible]లలో చేరును. వెడల్పుమూతలుగల సంచులతో వీని నూడ్చివేయవచ్చును. క్రొత్తగా ప్రవేశించినపుడు చేనంతయు నొక త్రాటితో నూడ్చిన నూడ్చివేయవచ్చును. ఈ చీడకు లోబడని ధాన్యములుండును. వానిని సంపాదించి పైరుచేసినచో నిది గలుగకయుండును. కొంచెము ముందుగ నీపైరు పెట్టుట కారంభించినయెడల నీచీడ తొలగిపోవును.

వరిమిడుతలు

సర్వసామాన్యముగా నీమిడుతల బాధలవలనే కర్షకుల కమితనష్టము కలుగుచుండును. అను[illegible] కలిగిన నీమిడుత పురుగులు వర్షఋతువు ముగియునంతకు పరిపూర్ణముగ పెరుగును. వారంగుడ్లు భూమియందు దాగియుండి పెద్ద వానలు కురిసినవెంటనే చిన్నచిన్న పురుగులుగా మారును. [illegible] నివర్ణము కొంచెము నలుపుగా [illegible]ను ఈ పురుగు మిక్కిలి చులుకుగా కదలుచు పెరుగుచున్న వరిమొక్కలపై బడి మొక్కలను నశింపజేయుచు వృద్ధిపొందును. [illegible] జీవావస్థలను కలిగి వెంటనే పెద్దదై రెక్కలు[illegible]. రెక్కలున్నను ఎగురజాలవు. ఒకచోటనుండి మరియొకచోటికి దుమికిపోవుచుండును. పదివారముల కాలములో నీజీవావస్థలన్నియు ముగియును. [illegible] వారములు మాత్రమే. [illegible] మిట్టిపడుచు [illegible] అందువలననే మిడుతవలె మిట్టిపడుచున్నా[illegible] విరోధుల నశింపజేయుట [illegible] బయళ్లలోను వరిచేలలోను [illegible] కూడ పెరుగుచుండును. వరిపొట్ట పోసుకొను [illegible] కారంభించు కాలములో నివిచేరి వరిపొట్టలలోని [illegible] రసమును పీల్చి మొక్కల నశింపజేయును.

ఈ మిడుతలను [illegible] ౩ అడుగుల పొడుగును ౭ అడుగుల వెడల్పును [illegible] సంచితో [illegible] నూడ్చవలెను.

ఈసంచి కొక వైపున [illegible] అడుగున లాగుటకు త్రాళ్ళు కట్టవలెను. పైన [illegible] వెదురు కఱ్ఱ యుంచవలెను. [illegible] యెడల నివి లేచిపోవును. [illegible] నిరంతరము బాధపెట్టినచో [illegible] రైతులు ఇంకొకసాధనము కనిపెట్టిరి. [illegible] తీసికొని దాని కిరుప్రక్క [illegible] నొక పొడుగాటి [illegible] నాచీడపురుగులు [illegible] యుండును. ఇంతకంటె [illegible] నొక [illegible] వరిపైనుడ్చినయెడల నీపురుగు నాశనము కాగల[illegible] దేశమున [illegible] మిక్కిలిగల పెద్దపులి [illegible] వానికి వరినల్లులు [illegible] అవి [illegible] చీడ యుండజాలదు, కాని [illegible] పెంచుట [illegible] క్షేమకరము.

వరి కాడను పట్టియుండు చీడపురుగు

The Rice Stem fly

ఈ చీడ తగిలిన వెంటనే వరిమొక్కయొక్క పైభాగము ఎండిపోవును. భూమికి కొంచెము ఎత్తున మొక్క తెగి క్రిందపడి వంగి పడిపోవును. పైభాగ మొండి క్రిందికి విరిగిపడి

వెంటనే వరిమొక్క నశించుచున్నది కొడవు చీల్చిచూచిన చో పచ్చిపురుగు అంతకములం దధికముగా కన్పించును. ఈ పీచెయొక్క అంకురములు వరిపారులో మారియుండి మొక్కలలోనుండురసమును పీల్చుకొని పెరిగి పెద్దవై కుద కు కొడవు విరుగగొట్టును. వరివాలములకే గాక చేనుచేలకు చిచెకలుగుచున్నది ఈపీచెపురుగు అభివృద్ధి చెంది రెక్కలు కలిగినపై వెలుపటకు వచ్చునప్పుడు అధికనష్టమును గావించుచుండును. వీని నంహారించుటకు తగిన మార్గము లంతగా గన్పించవు. చీడపట్టినతోడనే తెగులుకొట్టిన మొక్కల మొదలకు పొటాషియము మంచిది. ఒక్కొక్కప్పుడు కొద్ది పంటలను పండించి వానికి తగిన ఆహారము సమకూర్చి వాని సత్తువను పెంచి ... వరిమొక్క ... మంచివిమొదల నింక విధములను పురుగులను ... మార్చి వేయవచ్చును.

వరిపైరునకు హానిజేయు లద్దెపురుగు

The Army Wo.m of Paddy

ఈ లద్దెపురుగు చెన్న రాజధాని యందంతటను, ముఖ్యముగ మలబారు దేశములో నెక్కువగ వ్యాపించి యున్నట్లు తెలియుచున్నది. ఏటేట నిది మలబారుజిల్లాలో వర్షబుతువునకుముందు (సాధారణముగా గ్రీష్మఋతువులో) నారుమళ్ళపై బడి ధ్వంసము చేయుచుండును సాధారణముగా ఏప్రిల్ మే నెలలలో వరివిత్తు ... పైరు పెట్టునపుడు ... నారంభించును

వరిపొలములలో సన్నటి చిన్న పురుగులు ... పెరిగి పురుగులు ... సామాన్యముగ పగటిపూట పైరు మొలకల ... మొదలు ... నివసించును ... రాత్రి సమయములందు మరల వెలుపలికి వచ్చి మొలకలపై బడి తినుచుండును.

ఈ పురుగుల ... విశేషముగ పైరును ... ఒకచేనుపై ధ్వంసము చేసినపిదప ... యుండును ... క్రొత్త ... పురుగులు ...

ఈ జాతి కీటకములు ... ప్రబలుచుండుట వలన కోలయాపన జేయక గాంచిన వెంటనే ఉపసంహరించు మార్గముల నాలోచింపవలెను ఈ పురుగుపట్టినమడిని కొ పాడవలయునను ఆలోచనవదలి దానిచుట్టు ... లోతును అంతే వెడల్పుగల కాలువ త్రవ్వవలెను ... ప్రక్కల ఏటవాలుగానుండక నిట్రముగా నుండవలెను. అప్పుడా పురుగులు మడినుండి యితర మళ్ళలోనికి పోవుటకు యత్నించి కాలువలోనికి పడును. పిదప గట్టెక్కలేక నవి యచ్చటనే తిరుగులాడుచుండును. ఈ పురుగులనన్నిటిని పిదప చేరి కిరసనాయిలులో లేక నీటిలో వేసి చంపి పాతిపెట్టవలెను.

మలబారుజిల్లాలో పొన్నాని ... ప్రదేశములందు ... పల్లపు భూములందలి నీటిని బయటకు తోడివేసి ... పెరుగు ... సంవత్సరమున నీపురుగు యీ ప్రాంతముల విశేషముగా వ్యాపించి యుండెనట. అప్పుడచ్చటి రైతులు నీరు పుష్కలముగా నుండుటచేత ... కొంచెము కిరసనాయిలును పోయగా నాపురుగులన్నియు వెన్వెంటనే చనిపోయినవి తెలియవచ్చెను.

డివెలరాతో ఒకగంట కాలక్షేపము

(ఆంధ్ర పత్రికలో ప్రచురించినది)

"నేను మీ ... చాలా ... . కాని ఎవరును మీ ... నిష్పక్షపాతముగా భారతదేశ పరిస్థితుల ... చెప్పలేరు" అని అన్నాడు. ... నవ్వుతూ "మీరు నన్ను ... మరో గంట నాతో కాలక్షేపము చెయ్యాలి ... చేస్తే చాలు"

"ఇక్కడ మీరు నాతో ఒకగంట కాలక్షేపము చేసినందుకు ... నేను ... . నాకు ... అవసరమయిన సమాధి" అన్నాను నేను.

ఆయనతో ... మాట్లాడిన ... మాత్రం చూడకే వెళ్ళగూడదు అన్నాడు డివెలరా. ... తీసుకొని ... గోడలమీద ... అనేకముంది కొద్దిలక్క ... డివెలరాగారి ... పాలస్తీనా ... ప్రచురించిన ప్రశ్నలు ... "ఇక్కడ అందరిలోకి మీతోనే డివెలరాగారు ఎక్కువసేపు మాట్లాడిరి" అన్నాడు ఆయన. నేను వెళ్ళేటప్పటికి డివెలరాగారు ఆఫీసుగదిలో యున్నారు. అంతా నిరాడంబరముగా యున్నది. పుస్తకాలేమియు లేవు. ... ఆఫీసు ... లున్నాయి. నేను వెళ్ళగానే లేచి ఆహ్వానించాడు డివెలరాగారు. మేము అనేక విషయాల్ని గురించి మాట్లాడాము.

"భారత సమస్య ... నుండి ... అది ఒక దేశసమస్యకాదు ... సంబంధించింది" అని డివెలరాగారు అన్నారు. ప్రథమము. ... రెండు దేశాల్ని పోలుస్తూ "మా ... సమస్యలే మీకూ యున్నాయి. ముస్లిమ్ ... హిందు ముస్లిమ్ సమస్య, ... ప్రొటెస్టెంటు క్యాథలిక్కు భేదములు" అన్నాడు.

ఐరిషు దేశ పోరాటాన్ని భారత ... లో ... రాజకీయ నాయకులు చాలా ఉత్సాహంతో గమనిస్తూ టారు, అన్నాను నేను.

"దౌర్జన్య రాహిత్యమన నేమో తెలియదు"

"అదినాకు తెలుసును" అన్నాడు తలకొయ ... స్తూ డివెలరా. కాని ఐర్లండు ప్రజలకు దౌర్జన్య రాహిత్యమంటే ... . మీవాళ్లకు నిజంగా దౌర్జన్య రాహిత్యమంటే నమ్మకముందా?

"ఉంది. అది గాంధిగారి మతము ... కాంగ్రెసువారి ..." అని నేను జవాబిచ్చాను.

... ఇట్లాన్నాడు. "కొం ... పరిస్థితులను చూచి ఒకప్పుడు ... గాంధిగారు ... యిన ... దౌర్జన్య రాహిత్యము ..."

ఇంకో అనేకవిషయముల గురించి మాట్లాడుతూ ... "మేము ... బ్రిటిషువారు ట్రిబ్యూనల్ ... ఒకవేళ

...వరుంటే ఘామస్‌గారు చెప్పినట్టు సంకుచితంగా చూస్తే లాభంలేదు, ప్రపంచ న్యాయాలంగా చూడాలి. దానికి వారొప్పు కోరు?" అన్నా డాయన.

"బ్రిటిష్వారు మీ వస్తువులమీద పన్ను వేస్తే మీకేనష్టం కాదూ?" అన్నా నేను

"బ్రిటిషు పన్ను గడు"

"ఆడే బ్రిటీషువారి పన్నుగనుకూడేను అంగ్లేయ నే నా శ్లాఘ్నేహితుడు కాన్సర్వు ఆ...యిద్దరి కొని ప్రజలకి నిజంగనక తెలిస్తే నన్నే ఎన్నుకుంటారు."

చూస్తే డివెలరా ఉపన్యాస ధోరణిలో పడేటట్టు న్నాడు వినడానికంటె చెప్పడానికి ఇష్టంగా యున్నాడు

"నిజానికిమేము బ్రిటిషు సామ్రాజ్యంనుంచి విడిపో యాము" అన్నాడు గర్వంతో భాగ్యలేకపోటం మూలాని ఐర్లండులో పెద్ద పత్రికలకు వీలుంచేము."

ఎన్నికలలో నే గెలుస్తా అన్నాడు

ఐర్లండు ఎన్నికల. వాడావిడలోయుంది డివెలరాకి కాన్సర్వుకి మూడు విషయాల్లో పోట్లాట

...రాజభక్తి ప్రమాణం తీసివేయడం లేదా.

... ఘాయిశ్త గ్గిరిచ వూ లేదా.

... ...వని తీసివేయడమూ లేదా.

(తీసేయాల్ని డివెలరా అక్కరలేదని కాన్సర్వు)

డివెలరా గెలిస్తే రాజభక్తి ప్రమాణాలూనేముగ పమ తుందో తెలియదు కొని ఒకచిన్న విషయాన్ని చెపుతాను. డివెలరా కొంగ్రెలయాన్నుంచివస్తూ పార్లమెంటు భవనం దగ్గరకు వెళ్లాను సెనేటుడములు కార్యక్రమము మాడానికి డియులు ఇంటిముందర విక్టోరియా రాణిది పెద్ద విగ్రహముంది ఫోటో తీద్దామని కెమెరా ఎత్తాను పోలీసతడు పరుగెత్తుకొచ్చి అగమన్నాడు ఫోటోతియడానికి వీలులేదన్నాడు ఏమని నేనన్నాను "ఎవనా కొజ్ఞ. ఐరిషు చరిత్రమీరు చదివేయుంటారు ఒకవేళ భక్తి ప్రమాణంపోయినా విగ్రహాన్ని మట్టుకు లేపివేయరనుకుంటా." అన్నాడాయన.

(రాయిస్ వీక్లీ)

బీదలకు అన్నదానము

ఒకవరి ౨౯ వ తేది ఆదివారము రోజున సికింద్రాబాద్ సమీపమునయుండు ఐమాల్ పురములో శ్రీరామ భజన సమాజమువారు. బీదలకు అన్నదానము రసూల్ పురము క్యాంపులో చేయగలరు. తంసమాజములకు ఈశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యంబులిచ్చి రక్షించుగాక

ఇట్లు
ఒక శ్రేయోభిలాషి.

గోలకొండ పత్రిక

ఆంగీరస నామ సం॥ పుష్య బ॥ ౧౦

బుధవారము

హైద్రాబాదు రాష్ట్ర స్వదేశీ ఉద్యమము

ఇంతవరకును ఈ రాష్ట్రమందు స్వదేశీ వస్తువుల ఉత్పత్తి వృద్ధియగుటకు ప్రోత్సాహము లభించియుండిన, అదియంతయు సర్కారువారి కృపయనవలసినదేగాని ప్రజల యభిమానమని తలచుటకు వీలులేకున్నది. ఇట్లు సర్కారువారు యెంత కాలము యిటువంటి విషయములలో తీవ్రకృషి లాభకరముగ జేయుటకు సాధ్యమగును? అర్థశాస్త్రజ్ఞులును వార్తాశాస్త్రజ్ఞులును యెల్లనాల నిట్లు సరిగా జరుగజాలదని వచియించియున్నారు. ప్రారంభమందు మార్గము జూపుటవఱకేగాని గమ్యస్థానమునకు జేరువరకు సర్కారువారు నెంబడింపజాలరు. కావున ప్రజలే సర్కారువారి ప్రథమ ప్రోత్సాహమును చేయూతగా గొని త్వరలో తమ వృద్ధికి యత్నించవలయును.

ఈ రాష్ట్రమందు స్వదేశీ యుద్యమమును వ్యాప్తి జెందించి, రాష్ట్రీయ స్వదేశీ వస్తువులపై ప్రజల మనస్సులలో గాఢాభిమానమును నాటి, రాష్ట్ర సంపద్వృద్ధికి సహాయముచేయు నుద్దేశ్యముతో పుట్టిన 'మేడ్ ఇన్ హైదరాబాదు' సంఘము నిద్రించుచున్నట్లున్నది. మన దురదృష్టములకు తోడు హైదరాబాదులో ప్లేగు విజృంభించుట మంచి సాకే దొరకినది. లేనిచో వామన్ ఆర్. నాయకుగారి స్వదేశీ వస్తు ప్రదర్శనము యిప్పటికి జరిగియుండును. మేడ్ ఇన్ హైదరాబాదు సంఘమువారు కూడ ప్లేగువల్ల తమ యుద్యమమునకు విఘ్నము వచ్చెనని చెప్పకుండియుందురు.

ఫిబ్రవరినెల ౨, ౩ తేదులలో గృహ పరిశ్రమాలయమువారు ఒక ప్రదర్శనమును జరుపబోవుచున్నారని తెలియుచున్నది. అప్పుడు పరిశ్రమాలయమును స్థాపించినది మొదలుకొని యింతవరకును ఇచట చేతిపనుల వలన తయారైన వివిధ వస్తువులను ప్రదర్శింపబడునట. స్వదేశీ యుద్యమమందు గృహ పరిశ్రమలు నిర్లక్ష్య భావముతో జూడదగినవి కావు. నవీనపద్ధతి ననుసరించి పెద్దపెద్ద యంత్రముల సహాయముతో అత్యధికముగా వస్తువుల నుత్పత్తి చేయుట వలన యిపుడు ప్రపంచమందు యెన్నివిధములగు చిక్కులేర్పడుచున్నవో గమనించుచునే యున్నాము. ధనస్వామ్యములకు పనివాండ్రకు సంఘర్షణ లీసద్గతిమిల్లనే కల్గుచున్నవి. గృహపరిశ్రమల విషయములో నట్లుగాక శ్రమజీవులె యజమానులగుటవలన దేశమందు ద్రవ్యము అందరికిని తృప్తికరముగ పంచబడునదగును. స్వాతంత్ర్య సామ్రాజ్య వాదము పారదోలుటకు గృహపరిశ్రమలకన్న ఆయుధములేదు. అట్టి గృహపరిశ్రమలకు ప్రోత్సాహము నిచ్చుచున్నందుకు మన సర్కారువారు రెండవయు అనేకంగా

యులు. మైసూరు సంస్థానమువారు ముఖ్యముగా ఖద్దరు పరిశ్రమకు ప్రోత్సాహమిచ్చి రైతులకు దాయమును వృద్ధి జెందించుచున్నారు. ఇట్లే మన రాష్ట్రమందును ప్రభుత్వమువారు పల్లెలలో కష్టపడుచుండు రైతులకు రెండవ వృత్తిగా నుండగల ఖద్దరును ప్రోత్సహించుటకు పూనెదరని నమ్మెదము.

ప్రజలకు మేము జెప్పవలసిన విషయ మొకటి గలదు. సర్కారువారే అంతయు చేయగలరని ప్రజలు ఊరకుండుట సరిగాదు. తమ రాష్ట్రము యొక్క సంపద్వృద్ధికిని తమ రాష్ట్ర సోదరుల దారిద్ర్య నాశమునకును వారు స్వయముగా శ్రద్ధ వహించినగాని ప్రభుత్వముయొక్క పనులక్కరకు రావు. ప్రజలు తూష్ణీంభావము వహించిన సర్కారువారెంత ప్రయత్నించిన కూడ బూదియందు హోమమగును. ఈరాష్ట్రమందు ఎక్కువ మంది ప్రజ విద్యలేనివారు. కనుక విద్యావంతులందరు మొదట తమ సోదరుల మేలుకై పాటుపడి వారికి జ్ఞానము కలిగించి వారిని వృద్ధిమార్గమునకు దేవలసియున్నవి. త్వరలో యీమా కోరిక నెఱవేరునని యాశించుచున్నాము.

నల్లగొండ

—(మరికొన్ని వివరములు)—

[స్వకీయ విలేఖరి]

హరికథా కాలక్షేపము

వైదికపాఠశాల భవనమందు ౧౨-౧౩ జనవరి బుధ, గురువారము సాయంత్రము ౬ గంటలకు సుప్రసిద్ధ కవీశ్వరులును శ్రీపిఠాపుర సంస్థాన పండితులు నగు బ్రహ్మశ్రీ ఆదిపూడి సోమనాధరావుగారు ఇచ్చటి భాగ్యవశమున నీపురమునకు విచ్చేసి సాంఘిక రూపమున దయాకర విజయము సత్యసావిత్రి హరికథలు చెప్పిరి. వీరివాక్కు ధాటియు రచనా చమత్కృతియు చెప్పనలవిగాకయుండెను. శుక్రవారము మధ్యాహ్నము నల్లగొండ పౌరుల పక్షమున అర్ధ శతాబ్ద కానుకలు సత్కరించిరి. పిమ్మట హైద్రాబాద ప్రయాణమైనారు. యింకవీరి కథలు కొంతవరకు వినవలయునని కుతూహలురై యున్నారు. శ్రీ పండితుగారు రెండవపర్యాయము విజయముచేసి సాంఘిక దురాచారములకై పాటుపడుదురుగాక.

సంక్రాంతి సమారాధన సభ

పుష్య బ ౩ లు శనివారము ౪ గంటలకు శ్రీ సిద్ధోజిరావుగారి తోటయందు జౌసార్ క్షత్రియ మండలివారి పక్షమున సంక్రాంతి సమారాధన మహాసభలో అనేకులు పాల్గొనిరి. ధార్మిక యజ్ఞ సంతర్పణము రామలీలవారి సంగీతమును శ్రీయుత వీరభద్రయ్యగారు పండుగయొక్క ముఖ్యోద్దేశము గాక ఆచారముల గురించి యుపన్యసించిరి. అల్పాహారా సంతర్పణము రాత్రి ౮ గంటలకు ముగిసెను.

రామలీలా ప్రదర్శన నిర్వారాంతి వైదిక పాఠశాల భవనమందు కాశీనివాసులగు గౌడ బ్రాహ్మణులు పాండవ రామలీలలాట ప్రదర్శించుచున్నారు. అనేక స్త్రీపురుషులు లెల్లరు వచ్చుచున్నారు.

బీ యమునాబాయిగారు స్వర్గతియగుట

(వేల్పూరు విలేఖరి)

పుష్యబహుళ నవమి శుక్రవారము మధ్యాహ్నము బి. యమునాబాయి కుటుంబమునెల్ల దుఃఖాబ్ధిలో బడద్రోసి సత్యలోకము జేరుకొన్నది. మా పురజనులు వ్యసనముతో నున్నారు భజన సంఘమువారును యితరులగు పెద్దమనుష్యులును ఆమెకు శాస్త్ర సమ్మతముగా దహన సంస్కారాద్యుత్తర క్రియలను జరిపించిరి. బీదసాదలకు అన్నప్రదానము యథావిధిగ జరిగెను. కొలది దినములలోనే వీరి చరిత్ర గోలకొండముద్రాలయమునుండి వెడలగలదు. వీరి యుదాహరణము వలన ప్రతివారి కుటుంబములో ఐకమత్యము దురుగాక!

కాలమాన స్థితి

౧౩౪౨ వ ఫసలీ ఇసఫందార్ ౫ వ తారీఖుతో అంత్యమగు వారము

శీతోష్ణస్థితి

చల్లగానుండెను. వర్షములేదు.

పైరు

బీదరు, నిజామాబాదులలో నచ్చటచ్చట చెఱకుకోత జరుగుచున్నది. బీదరులో చెఱకుగడలను నాటుచుకూడా యున్నారు. ఖరీఫు. అబీకోతలు చాలామట్టుకు పూర్తి కావచ్చినవి మరఠ్వాడాజిల్లాలలో అచ్చటచ్చట పత్తి ఏరుచున్నారు. రాబి చక్కగా ఉన్నది. సుమారుగా నల్లగొండలో కొద్ది చోట్ల ఏరుచున్నారు. ఆజిల్లాలలోనే కొన్నిచోట్ల ఆపైరుకు తెగులు సంభవించినది.

తాబీ విత్తుట కొన్నిచోట్ల జరుగుచున్నది. మరికొన్నిచోట్ల భూములను సిద్ధముచేయుచున్నారు.

వ్యవసాయసామగ్రి

మంచినీరు మేత దొరకుచున్నవి. ఔరంగాబాదు బీరు నాందేడు, బీదరు, మహబూబునగరు, నల్లగొండలలో కొన్ని తావులందు పశువులవ్యాధియున్నది.

ధాన్యముల ధరలు

రాష్ట్రమున కంతయు సరాసరిధరలు క్రిందివిధాన నుండెను

గోధుమలు—	హాలీ రూ ౧ కి	—	౭-౪	శేర్లు
బియ్యము —	,,	—	౭-౧	
జొన్నలు —	,,	—	౧౬	


నోటీసు

సెంట్రల్ ప్రోవిన్సస్ చాందాజిల్లాలో చేరిన శిరివంచ (Sironcha) మాల్‌గుజారీ ఎస్టేటు తాలూకు 54 గ్రామములలోగల తునికిఆకు కంట్రాక్టు (గుత్త) కు దివి 20-2-1938 సం॥ ర౦॥ తేదీని నైజామ్ ఇలాకా మంచిరాల (Mancherial) రైల్వేస్టేషనుకు స్వల్పదూరములోవున్న వస్తూరు గ్రామములో సదరు ఎస్టేటుజమీన్‌దారువారిది వాళంబంగాళాలో వేలంవేయించబడును వేలం పాటషరతులు పాటకాలమందు తెలియబడును ఆఖరు పాటఖతమైనవెంటనే పాటమొత్తంలో సగం చెల్లించవలెను గనుక కావలశినవారు వేలంపాటకాలమందు హాజరై పాడుకోవచ్చును

Sironcha
Date Jany
1933


C Seetarama Naidu
Agent & Naib
Sironcha Estate


కొరకు కరకు నా పా యు యు



యడ్సువస్త్రముల అంగడి వద్ద

ఎకురువసరకులను కొనును





పట్టు గుడ్డలు

క్రొ [illegible] రకములలో [illegible] సరకు. సికెటు [illegible] గజమొకటి [illegible] అ. ౩ పై. [illegible] ఇంటి వెలమరియెక్కడ దొరకదు.



చీరె గుడ్డలు

పట్టువలె కనబడునట్లు చేయబడిన వాయిలు, క్రొత్త [illegible] ముద్రితము [illegible] గజ [illegible] పై. మొదలుకొని గలవు. [illegible] అనేకములైన అలంకార వస్తువులు [illegible] గలవు.



తువాలలు

రమ్యమైన రంగులు టర్కిషు టవలింగ్. గజ [illegible] మొదలుకొని గలవు. చెన్నిల్లి అంచులుగల తువాలు [illegible] తెల్లవాకబ్యాక్ టవలు డజను [illegible]

యడ్సు వస్త్రములఅంగడివద్ద నీవుఖర్చుచేయు ప్రతి యొక [illegible] ఎక్కువదొరుకును [illegible] లో ఎక్కువ, గుణములలో ఎక్కువ, మరియుధరలు చాలా తక్కువగనుండ, గుడ్డలుకూడా ఎక్కువ. [illegible] యడ్సు వస్త్ర [illegible] వాస్తవముగ యున్నవి. సరకు యంత్రాలయములనుండి నేరుగా చిల్లరఅంగడ్లకు పంపబడుచున్నది. ఇందువలన మధ్యవ్యవహారము చేయువారి లాభములు తొలగిపోవుచున్నవి. నీవుడబ్బుమిగిలి చు కొనగలిగి దాని లాభములను పొందుచున్నావు.

అన్ని యడ్సువస్త్రములును [illegible] మన్నికైనవి, చాలాకాలము ఉండును, [illegible] పోదు. [illegible] రకములు [illegible] రంగుల సంయోగము [illegible] లభించును — [illegible] అద్భుతమైన విలువగల సరకులను నీవు [illegible] పట్టువలె కనబడునట్లు తీర్చియున్న [illegible] గజము [illegible] అణాలంతతక్కువ వెలలకు దొరుకు [illegible] పట్టుగుడ్డలు గజము ఒకటింటికి ౫ అ. ౩ పై. [illegible] అందముగా ముద్రింపబడిన వాయిలు గజము ఒకటింటికి [illegible] పై. లు మొదలుకొని దొరుకును.

యడ్సువస్త్రములను కొన్నందువలన నీవు మరికొంత అధికముగా కొనగలుదువు — నీకు కావలసిన గుడ్డలనుమరికొన్నింటిని కొన్ని చేతిరుమాలులను, టీగుడ్డలు కొనగలుదువు. అయిన నీకు కావలసిన వస్తువులకొరకు నీవు [illegible] ఎక్కువ ఖర్చు పెట్టవు

(ఇచ్చియుండవు [illegible] హాలీసిక్కా)

{ ౧౯౩౩ జనవరి నెలలో యడ్సువస్త్రముల అంగడి వారమంతయు (శనివారమునాడు కూడకలిపి) తెరువబడియుండును }

మధ్యాహ్నపు టీగుడ్డలు అతిరమ్యమైనఅల్లిక పట్టుఅం [illegible] ఒక్కొక్కటి [illegible] మాత్రమే వాటి [illegible] చేతిగుడ్డలు డజ [illegible]



EDSU Fabrics

యడ్సువస్త్రములుఅలాఉద్దీను బిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాద్.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

అరెస్టులు, శిక్షలు, విముక్తులు

మదరాసు హైకోర్టు గుండవ కోర్టునందు జనవరి ౨౦ వ తారీఖునాడు ఇద్దరు వాలంటీర్లు నుట్టుగా ప్రవేశించి 'యూనియను జాకు' పతాకమును గిరులబెట్టి 'గాంధీమహాత్మునకు జే' అను నినాదములను గావించిరి. వారు వెంటనే అరెస్టు చేయబడిరి.

కామినియూనాధ్ తెవారి అను వ్యక్తిని మదరాసునుండి అండమాను దీవులకు పంపెదరని అనుకొను చున్నారట. మహావీరసింగు, గంగా ప్రసాదులను వారినికూడ అండమానుల కంప వచ్చునేమో!

హౌరాజిల్లా మేజిస్ట్రేటు తన జిల్లాలో శాంతి నొల్లంఘన నోద్యమమునకు తోడ్పడు కార్యములు జరుగుచునే యున్నవని అట్టి చర్యలను కార్యములను నివారించుటకై ౧౪౪ సెక్షనును ప్రయోగించినాడు.

చంపారనులో కాంగ్రెసు టపాను గొంపో వుచున్నని కొన్ని జాబులతోను బులెటిన్లతోను అరెస్టు చేసినారు. నేమానుమ చంపారనునకు మళ్ళ రైలుబండిగొట్టను లాగినందుకు (డిసెంబరు ౨౭వ తేదినాడు) అరెస్టుచేయబడిన యిద్దరు వాలంటీర్లకు ౬ నెలల కఠినశిక్షయు ౧౨ రూపాయలు జరిమానాయు విధింపబడెను. డిసెంబరు ౨౫ వ తేదినాడు మోతిహారిలోని విదేశవస్త్రముల దుకాణములను పికెటింగు చేసిన వాలంటీర్లలో ఒకరికి ౮ నెలల కఠిన శిక్షయు, ఒకరికి ౧౨ కొరడా దెబ్బలును గిరియా మొక గాంధీ దినోత్సవమునాడు మోతీహారిలో అరెస్టు చేయబడిన ౧౦ మందికి ౭ నెలలు మొదలుకొని ౯ నెలల వరకు వివిధములైన శిక్షలు విధింపబడెను. ౭ గురు స్త్రీలను ౬ గురు పురుషులను విదేశవస్త్రముల దుకాణములను పికెటింగుచేసి ౫ నెలల కఠినశిక్షను ౨౦ రూపాయల జరిమానాను పొందిరి.

జనవరి ౧౦ వ తేదినాడు పాట్నాలో ౨౪ గంటలు పికెటింగుచేసిన గుజరాతు నాయకులలో నొక్కరైన వాలంటీర్ల [illegible] నాయకురాలైన తనువాని సుబద్రాబాయి అరెస్టు చేయబడెను. మొదటి జట్టువారికి ౬ నెలలకఠినశిక్షయు అనేక విధములు జరిమానాలు విధింపబడెను ఇద్దరు [illegible] కాంగ్రెసు డిక్టేటర్లకు ౬ నెలల కఠిన శిక్షలు విధింపబడినవి.

కలకత్తా ప్రెసిడెన్సి ప్రధాన మేజిస్ట్రేటు ముగ్గురిని సర్కారు అధికారులపై కుట్రచేసిన నేరమును నమ్మకంచి శిక్షవిధించి యుండెను. వారు హైకోర్టుకు అప్పీలు చేసికొనగా ముగ్గురికి శిక్షలు తొలగెను.

బొంబాయిలో కాంగ్రెసు ప్రచారకుడగు శ్రీయుత షా [illegible] నాయకుడు [illegible] ౧౧ వ తేదినాడు [illegible] వెడలియుండెను. నిషేధించబడిన పదినిముషములలో పోలీసులకగపడి పోవలసిన [illegible] ఒక సంవత్సరము కఠిన శిక్షయు ౧౦ రూపాయలు జరిమానాయు విధింపబడెను.

కొంతకాలము క్రిందట అర్ధిక విన్నపములకు సంబంధించిన కొందరు బొంబాయి కాంగ్రెసు ప్రచారకులు జనవరి ౧౦ వ తేదినాడు విముక్తుల చేయబడిరి.

సియుల్కోటు జిల్లా యందలి ధంధుకువా గ్రామమందు జరిగిన డిక్టేటరుల గనోత్సవమున పాల్గొనిన ౨౫ మంది డిక్టేటరులకు చెరి ౬ నెలల కఠిన శిక్షయు ౩౦ రూపాయలు జరిమానాయున్న విధింపబడెను.

మదరాసులో 3 మంది కాంగ్రెసు వాలంటీర్లకు పికెటింగుచేసినందుకై 3 నెలల కఠినశిక్ష జనవరి ౧౬ వ తేది విధింపబడెను.

గత గురువారము మధుర కాంగ్రెసు వాలంటీర్లు కొందరు గ్రామములగుండా కాంగ్రెసు పత్రములు పంచినందుకు అరెస్టుచేయబడిరి. వారికి నాల్గునెలలకఠిన శిక్షవిధింపబడినది.

కలకత్తాలో డిక్టేటర్ల దినోత్సవమును జరిపినందుకు ౪౧ మంది అరెస్టుచేయబడిరి.

కాన్పూరులో బ్రిటిషు వస్తువుల బహిష్కరించవలెనని ప్రచారముచేయుచు కొన్ని ఊరేగింపులు జరిగినవి. అందు ౧౨ మంది అరెస్టు చేయబడిరి.

సంయుక్త రాష్ట్రపు కాంగ్రెసుకమిటివారు జనవరి ౧౫ వ తేది నర్బదకులకుగా ౩౫ మంది నభ్యులన్ని చేయబడిరి. పోలీసువారినది చూడగానే ఆందోళనకర్తలు. అది మొదలుకొని ప్రతిచోట ను అతిజాగ్రత్తగా వెదకిరి. మొత్తముమీద యుప్పుడరెస్టు చేయబడినవారు ౨౫ మంది అయినారు.

కలకత్తాలో బెంగాలు డిక్టేటరును వరించి యుంచుటను అరెస్టుచేయబడిరి.


మహాకమనజామతు
ఆబుకారిముల్కీ సర్కారుఆలీ
యిష్తెహార్

దీనివల్ల తెలియచేయునదేమనగా యీసాలు ఆబుకారి జిల్లా సికింద్రాబాదు వగైరాకు ఆత్రాపు జిల్లా మహబూబునగర్ తాలూకా పోలీసు వర్తుల బీచట రాజంపల్లెను మాగతున్నవ తాలూకా కామారెడ్డి ఇల్లారెడ్డి జిల్లా నిజామాబాదులో మద్రాసు ముప్పాలయ్య ఫర్మా గురించి చేస్తామని రూములందు మొత్తముగాను [illegible] ఆయుర్వేద వారి వారి అభ్యంతరములతో సంబంధించేదయుండవలెను [illegible] విమయము ముఖ్యమైన మొకద్దమ [illegible] మొకద్దమా జరిగే తారీఖునాటికి మొహిపాని (రాష్ట్ర) సంబంధముల వారికి యున్నవని యుక్తపడును.

ఈ మొకద్దమ వగైరాల్లో మొకద్దమలో హాజరు కాలేకపోయినయెడల [illegible] ప్రకారము [illegible] మొకద్దమలు తేలిపోవును [illegible] ప్రతివాదులకు [illegible] లో మొన్న తొలగించి నిర్ణయిస్తున్నది. తేకగిము ముఆయిన్నన్నిటిని మొన్ని దినములు ఆయనవారి పరిశీలనచేయబడును. మొకద్దమచేసేవారి రహస్యముగా వుంచబడును. మొత్తానికి తెలియచేయబడినది.

మదద్గారునాజము

అబుకారి



నాజు అలారము

మార్కెట్లో అన్నిటికంటెను మంచిది పరిశీలించుట మీరు తెలుసును

మా "నాజు" ను అన్ని అలారములకంటె గట్టిగా మ్రోగుటయే గాక ఎక్కువకాలము మన్నికైనది [illegible] చౌక ధర

దయచేసి మా దుకాణములో ఉన్న "నాజు" అలారములను చూచి యెంచుకొనుడు

యస్. ఫిరోజ్షా అండు సన్సు

ఆబిద్ బిల్డింగ్స్, హైదరాబాదు (దక్కను)

ప్రసిద్ధికెక్కిన

డాక్టర్ వామన గోపాల్

వారివలన తయారుచేయబడిన

సర స ప రి లా



మందులన్నిటిలో కెల్ల మంచిదయిన ప్రసిద్ధికెక్కిన డాక్టర్ వామన గోపాల్ వారి [illegible] ఉపయోగించిన [illegible] నివారణ చేయును.

ఇది రక్తమును శుభ్రపరచును [illegible] తెలుసును [illegible] ప్రశస్తమైనది [illegible]

M. D Dattatraya &co [illegible]

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.